కథ

# మహారాజ పరంపర

''షేమ్...షేమ్! బాబాయ్! నాకు పెళ్లి చేయలేకపోతున్న నీ అసమర్థతకి నేను చాలా చాలా సిగ్గుపడుతున్నాను. కనీసం నా బాధ ఈ ఎలక్షన్స్ టైంలో వై.ఎస్.కి చెప్పుకునుంటే ఎం.ఎల్.ఎ సీటు ఇవ్వకపోయినా, పెళ్లాన్నైనా చూపించును. చిరంజీవిని ఆశ్రయించి వుంటే సామాజిక న్యాయం పేరు చెప్పి ఎవర్నైనా గెస్ట్ ఆర్టిస్టును చూపించి పెళ్ళైనా జరిపించును'' అంటూ ఆయాసమొచ్చి భైరవప్రసాదు మంచి నీళ్లు జగ్గు ఎత్తి గటగటా నాలుగు గుక్కల నీళ్లు తాగాడు. వాళ్ల బాబాయి గుహనాధ మూర్తి ''అయ్యిందిరా...




నీపసరగోల మరింకా మిగిలిన పార్టీల నాయకులు చంద్రబాబు, జె.పి, కె.సి.ఆర్, నారాయణ, రాఘవులతో కూడా చెప్పేసుకునుంటే వాళ్లూ నీకెక్కడో ఓతలమాసిన పిల్లని చూసి పెళ్లి చేయించి ఉండే వాళ్లేమో!" అన్నాడు. ప్రక్కనున్న మీగడపాటి రామ్ భూపాల్‌రావు కలుగజేసుకుంటూ "భైరవప్రసాదూ! నామాట విని కాస్త కూలవ్వు. రోజూ అరిగిపోయిన రికార్డులా మీ బాబాయిని నీకు పెళ్ళి చేయ్యడంలేదని ఒకటే పోరుపెడితే ఎలాగూ! నన్నడిగితే నీకోసం ఓ ఆడపిల్ల పెళ్లామంటూ ఈపాటికే ఎక్కడో పుట్టే ఉంటుందయ్యా! నామాట నమ్ము. పెద్దముండావాణ్ణి ఎందుకు చెబుతున్నానో కాస్త ఆలోచించు" అన్నాడు భైరవ్ భుజం తట్టి సమాధానపరుద్దామని.

డా॥ మంతెన సూర్యనారాయణరాజు

భైరవప్రసాదు ముఖంలో రంగు మారింది. కొద్దిగా ప్రసన్నుడైనట్లు "అంకుల్! మీ మాటలు వింటుంటే నాకెందుకో ఇంకా ఎక్కడో అడుంటిన ఆశ చిగురిస్తున్నట్లుగా అనిపిస్తోంది" అన్నాడు. గుహనాధమూర్తి సిగరెట్ వెలిగిస్తూ "వెధవా! ఈ మధ్య స్వైన్‌ఫ్లూ జబ్బులొచ్చిపడుతున్నాయి. ఇప్పుడు నిన్ను అర్జెంటుగా పెళ్లాడేటందుకు ఏ అమ్మాయైనా ముందుకొచ్చిందే అనుకో ఆ వ్యాధి ఉందేమోనని అనుమానం కలగడం సహమేకదా! అయినా పెళ్లంటే మాటలా! నూరేళ్ల పంట" అన్నాడు. తనలో సహనం నశించిపోతున్నట్లుగా గట్టిగా ప్రసాదు "ఆ..! పెళ్లి చెయ్యమన్న ప్రతిసారీ ఇలాగే ఏదో కాకమ్మకబుర్లు, జబ్బులు వంకబెట్టి పోస్టుపోను చేస్తున్నావ్! అవును లోగడ బర్డ్‌ఫ్లూ, అంతక్రితం ఆంత్రాక్స్, అంతక్రితం ఎయిడ్స్ అంటూ భయపెట్టావు. అసలు నాకు పెళ్లి చెయ్యాలని నీకుందా! లేక పనిపిల్లనైనా లేవదీసుకుపోనా! నసపెట్టక తొందరగా చెప్పు. ఏజ్‌బారై పోతోంది నాకు".

"ఛీ! ఛీ! నీ బుద్ధిలాగే నీ ఆలోచనలూ ఎప్పుడూ ఛండాలంగానే తగలడతాయ్! మనది నిప్పులాంటి వంశంరా! రాజా మీర్జాపురం జమిందారీ అంటే నా చిన్నతనంలో ఎంతపేరు ప్రఖ్యాతులు, మర్యాద మన్ననలుండేవి. ఆ రోజులే వేరు. వంశ ప్రతిష్టలైతే!" "ఆపు. ఆపేయ్! ఎన్నాళ్లు ఈ డైలాగులు చెప్పి నా పెళ్లి జరక్కుండా చేస్తావు. ఇంటిపేరు కస్తూరివారు ఇంట్లో బగ్గిలాయలకంపు అని, మాతాతలు నేతులు తాగారు మేం మూతులు నాకుతున్నాం అంతేగదా! నేనింక నీ మాటలు విననుగాక వినను. నీకు నేను డెడ్‌లైన్ చెబుతున్నా! జాగ్రత్తగావిను. వారం రోజులు టైమిస్తున్నా! పిల్లని చూసి అర్జెంటుగా పెళ్లైనా చెయ్యాలి లేదా నాదారి నన్ను చూసుకోనివ్వాలి. అన్నట్టు నాకిప్పుడు ప్రక్కవీధిలో పాప లైనేస్తోంది. కులం విషయం పక్కనపెడితే ఆమె మెళ్లో మూడు ముళ్లూ గట్టిగానే వేసేస్తా!" "అమ్మమ్మ! నీతో గొప్ప చిక్కొచ్చిపడిందిరా! అయినా నీ పెళ్లి నా చావుకొచ్చినట్టుందిరా బడుద్దాయ్! ఇదే మాసం ఆషాఢమాసం. ఈ నెలలో పెళ్లి చేస్తే ఎవరన్నా ఛీ అంటారు. ఎలాగూ ఇంతకాలం ఆగావుగా! కొద్ది రోజులు ఓపికపట్టు. బంగారంలాంటి పిల్లని తెచ్చినీకు కట్టబెడతా! వింటున్నావా" "బాబాయ్ వట్టి మాటలొద్దు. కట్టబెడతాను కట్టబెడతానని ఇన్నాళ్లూ తాత్సారం చేసినందుకు తలలో ఎకరం నేల జుట్టు ఊడిపోయింది. నానాబాధ నీకెలా చెప్పేది. రేపు నువ్వు నాకు పెళ్లి చేసినా రాహుకాలం యమగండం అని, దిబ్బాదిరుగుండం అని, నాపిండాకూడని అఘోరిస్తూ ఏదో ఫిటింగ్ పెడతావు. అందుకే గురువుగారూ! రగడపాటి రాంభూపాలంగారూ మీరన్నా నాకు పెళ్లి చేసి పుణ్యం కట్టుకుందురూ! మా బాబాయికి అన్నీ శంకలూ, అనుమానాలే ఎప్పుడూ" అన్నాడు భైరవప్రసాదు.

"రాంభూపాలం! నాకు ఆఫీసు టైమ్ అవుతోంది. పైగా ఇయర్లీ ఆడిట్ జరుగుతోంది. ఇప్పటికే చాలా లేట్ అయ్యింది మరి నేవెళ్తున్నాను" అంటూ అక్కణ్ణుంచి వెళ్లిపోయాడు. భైరవప్రసాదు గుహనాధమూర్తి వెళ్తున్నవైపు చూస్తూ బాధగా "రాంభూపాలంగారూ! మరినాపెళ్లి సంగతి' అంటూ చిందులు వేశాడు. రాంభూపాలం "మనంఇటుపై ఆప్రయత్నంలో ఉందాం! అయినా ప్రసాదూ నీ వయస్సిప్పుడు మూడు పదులేగా! పైగా పాతికేళ్లొచ్చేదాకా నీకు మీసమే మొలవలేదు. మీదో మహారాజ పరంపర. గుహనాధమూర్తి తల్లి అంటే మీ నాయనమ్మ కోరిక ప్రకారం రాజవంశీయుల పిల్ల దొరికే దాకా ఆగకతప్పేలా లేదు. ఈలోగా.." అంటూ ఆగిపోయాడు.




"మీగడపాటి అంకుల్.. నాకు కోపం వచ్చేస్తోంది. తొక్కలో రాజ పరంపర. నేనేమైనాసరే ఒక ఇంటివాణ్ణి కావాలి ఆదే నా తక్షణ కర్తవ్యం" అంటూ పౌరాణిక సినిమాలోని డైలాగ్ కొట్టాడు భైరవప్రసాదు.

రాంభూపాల్ నెమ్మదిగా భైరవప్రసాద్ చెయ్యిపట్టుకుని ముందుకు నడుస్తూ "ఎంతన్నా మీది రాజవంశమయ్యా! నాకు తెలిసిన ఒక అమ్మాయి మన 'మహారాజా పిక్చర్ ప్యాలెస్' దగ్గర సంధులో ఉంటోంది. తనదీ రాజపరంపరే అంటూంటుంది. కాకపోతే ఇప్పటికే ఇద్దరు ముగ్గుర్ని భర్తల్ని మార్చేసిందంటా. ఓ ఇరవైయేడో, ఎనిమిదో ఉంటాయి. గ్లామరస్‌గానే ఉంటుంది. "ఛీ! ఛీ! ఇంత బతుకూ బతికి ఇంటెనకాల చచ్చినట్టు సెకండ్ హ్యాండ్, థార్డ్‌హ్యాండ్ అమ్మాయిని మనువాడడమా! ప్రెస్టేజ్ క్వశ్చన్" అన్నాడు ప్రసాదు. "భైరవప్రసాదు మనం ఈవినింగ్ కలుద్దాం! నాలిగింటికల్లా నువ్వు ఫ్రెషప్ అయిఉంటే నిన్ను నేను నాలుగు కాలేజీల సెంటర్‌కి తీసుకువెళ్తా! అక్కడనువ్వు మాటేసి ఉండు అక్కడ నీకు అందమైన అమ్మాయిలు కనిపిస్తారు బై!" అంటూ మీగడపాటి రాంభూపాలరావు తన దారిన తాను వెళ్ళిపోయాడు.

* * *

పిల్లని పిల్లగాలి వీస్తున్నది. ఆకాశం మబ్బుపట్టి మసకగా కనిపించసాగింది నాలుగు కాలేజీలు విడిచిపెట్ట సాగారు. అన్ని వై పుల నుండి గుమిగూడుతున్న ఆడపిల్లలు. వాళ్ళని చూసి తుంటరి డైలాగులు పేలుస్తున్న కుర్రకుంకలు. రగడపాటి రాంగోపాల్ సిగరెట్ కాలుస్తూ కూడలిలో ఒకచోట ప్రక్కన భైరవప్రసాద్‌తో పాటు నించుని ఉన్నాడు. రాంభూపాల్‌ని పెళ్లాం వదిలేసి పోయినకాడనించి ఊరుమీద బలాదూర్‌గా తిరగటం అలవాటయింది. లైట్‌గా అతనిది వయస్సు రీత్యా వచ్చిన బట్టబుర్ర. ప్రసాదు కళ్ళకు కనువిందు చేస్తున్న అమ్మాయిల్ని కొరుక్కుతినేలా చూస్తూ ఉండిపోయాడు. భైరవని దగ్గరకు పిలిచి "చూశావా! ప్రసాదూ ఆ బాబ్‌డ్ హెర్‌స్టయిల్ అమ్మాయి స్కర్టు వేసుకోలే దూలపల్లి సంస్థానం మీర్జా మంగళగిరి రాజా వారి మనవరాలు పేరు సుష్మ. కొద్దిగా ఆమెకు ఇటువైపున ఉన్న పంజాబీ డ్రెస్ వేసుకుని అమ్మడు దబ్బపండు ఛాయలో కనిపిస్తున్నది. పెద్దాపురం రాజావారి కూతురుబిడ్డ భానుశ్రీ. ఆమెకు ఎదురుగా కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుని చీర జాకెట్ ధరించిన అమ్మాయి గొంకులమర్రి సంస్థానాధీశుడు భానుప్రసాద్ గారి సెకండ్ సెటప్ మనవరాలు పేరు రేష్మ. ఇంకో అమ్మాయి కాస్త అడ్డకురచగా ఉన్న పిల్ల హైహీల్స్ వేసుకున్నామే కొండపల్లి రాజావారి మునిమనుమరాలు మంగమాంబ. నీ లెవల్‌కి తగ్గట్టు వీళ్ళలో నువ్వు ఒక్కర్ని సెలక్టు చేసుకుంటే మీ రాజవంశ పరంపరకి అర్థం పరమార్థం" అన్నాడు.

భైరవ ప్రసాద్‌ని బాత్రూమ్‌లోకి గెంటి ఆ బట్టలు మార్చుకుని స్నానం చేసి రమ్మని టవల్ అందించాడు. క్రమేపీ జరిగింది మర్చిపోవాలనే ప్రయత్నంలో స్నానం చేసి బట్టలు మార్చుకుని వస్తూ తాత తాలూకు కత్తి డాలుతో బాటు గోడకు తగిలించి వుంటే వాటికి నమస్కరిస్తూ "నాన్నా! నువ్వు ఇంటికి పెద్దకొడుకుగా బ్రతికి వుండి వుంటే జరిగిన దానికి నీ ముందే దీనితో తల నరుక్కుని చనిపోయే వాణ్ణి. ఇక్కడ అంకుల్ నా చావు నన్ను చావనీకుండా సైంధవుడిలా అడ్డుపడ్డాడు"

" ఔను అంకుల్! మీరు చెప్పారు నేను విన్నాను. వాళ్ళను నేను పెళ్లిచేసుకునే ముందు రాజపరంపర మాట దేవుడెరుగు. ఆ నలుగురి అందం ముందూ నా అందం దిగదుడుపే! ఏం చూసి నన్ను వాళ్లు లవ్ చేస్తారు. పెళ్లాడతారు" అని అడిగాడు.

ఔను కదా! అన్నట్లు రాంభూపాలరావు నాలుక కరుచుకుని "నిజమేమరి. అందచందాల మాటెలా ఉన్నా నీదీ రాజపరంపరే కదా! అదిసరిపోదా! చదువు సంధ్యలు, ఆస్తిపాస్తుల విషయం తరువాత మాట. ముందు రంగ ప్రవేశం కానీ" అంటూ ముందుకు నెట్టాడు. వెంటనే భైరవప్రసాదు ఆనందంగా తలకట్టు సరిచేసుకుని కాలర్ ఎగరేస్తూ "అంతేనంటారా అంకుల్! ఓకే! ఐ ట్రై మై లెవల్ బెస్ట్" అన్నాడు వాళ్ల వైపుకు నడుస్తూ. ఆ అమ్మాయిల దగ్గరకెళ్లి 'హాయ్' అంటూ విష్ చేశాడు. ఫార్మాలిటీ కోసం ఆ నలుగురూ సరదాగా, స్టైల్‌గా అతనికి 'హాయ్' చెప్పారు అంతే అది అడ్వాంటేజ్‌గా తీసుకుని భైరవప్రసాద్ తనకు తానుగానే నేను పలానా రాజవంశానికి చెందిన వ్యక్తిగా పరిచయం చేసుకున్నాడు. ఆ అమ్మాయిలు వెటకారంగా ముసిముసి నవ్వులు నవ్వుతూ 'ఓ...ఐసీ!' అన్నారు నలుగురూ కూడాబలుక్కున్నట్లు. తిన్నగా ఉండకుండా ఏవో కుళ్లు జోకులు వెయ్యబోతే ఒక్కొక్కరూ అక్కణ్ణుంచి జారుకోబోయారు. చెయ్యిపట్టి ఒకామెను ఆపబోతుండగా నలుగురూ ఏకమై నెత్తి మీద నాలుగు మొట్టికాయలు వేశారు. అంతే ఎక్కడి వాళ్లక్కడికి ఎవరిదార్నవారు వెళ్లిపోయారు. తలెత్తుకోలేక ప్రసాదు అవమాన భారంతో రాంభూపాల్‌రావు కోసం ఎక్కడా అంకుల్ అంటూ చూస్తే అతనెప్పుడో అక్కణ్ణుంచి జారుకున్నట్లు గ్రహించాడు.

అవమాన భారంతో మోటర్‌బైక్ దగ్గరకు ఎలావెళ్లాడో భైరవప్రసాదు అతనికే గుర్తులేదు. అన్నీ సవ్యంగా వుంటే రాజా భైరవప్రసాదు బహద్దూర్ అని పిలిపించుకోవలసిన భైరవుడు ఇంటికొచ్చి తనగది తలుపులు గడియ పెట్టుకుని స్టోర్‌రూమ్‌లో వున్న కిరోసిన్ డబ్బా ఆరులీటర్లది తెచ్చి తలమీద వంటి మీద స్నానం చేసినట్టుగా వంపేసుకున్నాడు. అగ్గిపెట్టె కోసం, లైటర్ కోసం దేవులాడితే అవి ఎక్కడా అగుపించలేదు. తన తెలివి తక్కువతనానికి తానే సిగ్గుపడి తలుపు తెరిచి హాల్లోకొచ్చాడు. ఎదురుగా రాంభూపాల్‌రావు దర్శనమిచ్చాడు. "అంకుల్ చెప్పాపెట్టకుండా ఎక్కడికెళ్ళనిట్టు. మ రాజవంశానికే తీరని అవమానం జరిగి పోయింది. చెప్పుకుంటే సిగ్గు. ఆ ఆడాళ్లు నన్ను మొట్టికాయతో సత్కరించారు. అగ్గిపెట్టె ఇలాగిచ్చి పుణ్యం కట్టుకోండి. ఇంత జరిగాక నే బ్రతకడం దండగ" అన్నాడు. రాంభూపాల్ అగ్గిపెట్టె భైరవప్రసాదుకి ఇస్తూ ముక్కు పుటాలకు సోకిన కిరోసిన్ వాసనను గమనిస్తూ "అబ్బాయ్! వంటి మీద కిరోసిన్‌గాని, పెట్రోల్‌గాని వంపుకున్నావా చద్దామని, ఇప్పుడేం కొంప మునిగిందని ఆత్మహత్యా ప్రయత్నం చేస్తున్నావు. ప్రతిదానికీ నిరాశా నిస్పృహలు తగవు. నామాట విను. నీకావలసింది పెళ్లేగా! చేయించే పూచీ నాది. మీ బాబాయ్ గుహనాథమూర్తి వల్ల ఏమౌతుంది తోటకూరకట్ట. ఆ అగ్గిపెట్టె ఇలాగివ్వు" అంటూ దాన్ని భైరవప్రసాద్ చేతిలోంచి లాక్కున్నాడు.

భైరవ ప్రసాద్‌ని బాత్రూమ్‌లోకి గెంటి ఆ బట్టలు మార్చుకుని స్నానం చేసి రమ్మని టవల్ అందించాడు. క్రమేపీ జరిగింది మర్చిపోవాలనే ప్రయత్నంలో స్నానం చేసి బట్టలు మార్చుకుని వస్తూ తాత తాలూకు కత్తి డాలుతో బాటు గోడకు తగిలించి వుంటే వాటికి నమస్కరిస్తూ "నాన్నా! నువ్వు ఇంటికి పెద్దకొడుకుగా బ్రతికి వుండి వుంటే జరిగిన దానికి నీ ముందే దీనితో తల నరుక్కుని చనిపోయే వాణ్ణి. ఇక్కడ అంకుల్ నా చావు నన్ను చావనీకుండా సైంధవుడిలా అడ్డుపడ్డాడు" అంటూ కుమిలిపోయాడు. అనునయిస్తూ ప్రసాదు దగ్గర కూర్చుని "అబ్బాయ్, భైరవప్రసాద్ బహదూర్! మీ నాన్నగారు కత్తేనా... కిరీటాలు గట్రా..." అంటూ ఆరా తీశాడు రాంభూపాల్. బోరున విలపిస్తూ భైరవప్రసాదు "ఏంచెప్పమంటారంకుల్, మీమిత్రుడు... మా బాబాయి గుహనాథమూర్తి వాటిని వేలం పాటకు పెట్టి ఓ అమెరికన్‌కి వెయ్యి డాలర్స్ వస్తే అమ్ముకుతినేశాడు. మాకు మాత్రం ఏమి మిగిల్చాడుగనక. అయ్యోపోయే, అమ్మోపోయే" అన్నాడు. ఏమనలేక రాంభూపాల్ "ఏమో అనుకున్నా గానీ.. మీ బాబాయికి డబ్బు ఆశ బాగా ఎక్కువే!" అన్నాడు.

"మరేంటనుకున్నారంకుల్. నాకు పెళ్లి చేస్తే మా రాజవంశీకుల తాలూకు ఆస్తి తన అజమాయిషీ నుంచి చెయ్యి జారిపోతుందని ఎక్కడివక్కడే, ఎలా ఉన్నభూములు, బంగ్లాలు, జాగీరు అంతా

యాజ్ఇట్ఈజ్‌గా అట్టేపెట్టేశాడు. నాకు అనుమానంగా ఉంది ఈయన గారు కాస్తా హరీమంటే ఇదంతా ప్రభుత్వ పరమై పోతుందేమోనని." అక్కసుతో అసలు విషయం పైకి చెప్పేశాడు. రాంభూపాల్‌రావు "కొంపదీసి స్విస్‌బ్యాంకులో ఖాతా తెరిచి అక్కడేమైనా కొంతసొమ్ము దాచాడంటావా!" అని అడిగాడు.

"ఏమో ఏమి తగలడ్డాడో నాకైతే ఏం చెప్పడు. సీక్రెట్ లాకర్స్ కొన్నింటిలో నగల రూపంలో బంగారం ఉంది. పట్నంలో పెళ్లాం పిల్లలతో మకాం పెట్టి చదివిస్తున్నాడు. వీడికున్నది ఇద్దరు కూతుళ్ళు. ఒక్క కొడుకు" "ఏమోనయ్యా! నిన్ను చూస్తే నాకు మా గొప్ప జాలేస్తోందయ్యా! ఆస్తిపాస్తులివ్వక పోయినా కనీసం పెళ్ళి చేసి నిన్నో ఇంటి వాణ్ణి చేసుంటే నేను ఆనందించేవాణ్ణి. ఏమంటావు?" అన్నాడు. ఈలోగా గుహనాథమూర్తి వస్తూ కనిపిస్తే "అంకుల్ బాగా చెప్పారు మీరు. అదిగో వచ్చేస్తున్నాడు మలపత్రాష్టుడు. ఆ టానిక్ మార్చండి అసలే అనుమానం మనిషి" అన్నాడు భైరవ ప్రసాద్. మళ్ళీ తనే నెమ్మదిగా అతనితో "మీరు బయల్దేరండి. నాలుగు కాలేజీల సెంటర్‌లో జరిగినది పొరపాటున బాబాయి దగ్గర వాగకండి" అంటూ బ్రతిమాలాడు, రాంభూపాల్‌రావు భైరవ ప్రసాదు షర్ట్ పాకెట్ వైపు అదే పనిగా చూడసాగాడు. విషయం గ్రహించిన ప్రసాదు ఐదొందల నోటు తీసి వాళ్ల బాబాయి చూడకుండా అతని జేబులో పెట్టాడు. ఇక దయచేయండి అన్నట్టు దణ్ణం పెట్టాడు. రాంభూపాల్‌రావు గుహనాథమూర్తిని విష్ చేసి అక్కణ్ణుంచి లేచి చెక్కాపోయాడు.

* * *

కట్టుకున్న పెళ్ళాం వదిలేసి పోయినా వయసొచ్చినప్పట్నుంచీ రాంభూపాల్‌రావు జిమ్ కెళ్లడం, అక్కడ బాడీని కంట్రోల్‌లో పెట్టుకోవడం నేర్చుకున్నాడు. గుహనాథ మూర్తి, భైరవప్రసాద్‌ల రాజవంశ ఆస్తులకు అతోక అనాథరైజ్డ్ బాడీగార్డు అని చెప్పుకోవచ్చు. రాంభూపాల్ వెళ్ళే జిమ్ ప్రక్కనే ఈ మధ్య 'సునామీ రాణీ' అనే అవివాహిత లేడీస్ కోసం జిమ్ ఏర్పాటు చేసింది. అక్కడికి భైరవప్రసాద్‌ని తీస్కెళ్ళి రాణీకి పరిచయం చేశాడు రాంభూపాల్. వివేక హీనుడైన ప్రసాదు ఇంకేమీ దొరకనట్టు సునామీ రాణీ అనే పేరెందుకు పెట్టుకున్నారని ఆమెను డైరెక్టుగా అడిగేశాడు. అందుకామె ఎటు వంటి కోపతాపాలకూ లోను కాక "నా అసలు పేరు 'పులోమజారాణీ' అండి. కాకపోతే నేను ఏదనుకుంటే అది వెంటనే జరిపించేస్తుంటానని అంతా నా పేరును 'సునామీరాణీ'గా మార్చేశారు" అంది. ప్రసాదూ రాణీ షేక్‌హేండ్స్ ఇచ్చుకున్నారు. సునామీరాణి చెయ్యి తాకగానే భైరవ ప్రసాద్ వంట్లో విద్యుత్ ప్రాసైనట్లు అనిపించింది. అతనికి ఒక అనుమానం వెంటాడింది. దాని నివృత్తికోసం "మీ వయస్సు ఇరవై ఉంటుందా?" అని అడిగేశాడు.

రాంభూపాల్ వెళ్ళే జిమ్ ప్రక్కనే ఈ మధ్య 'సునామీ రాణీ' అనే అవివాహిత లేడీస్ కోసం జిమ్ ఏర్పాటు చేసింది. అక్కడికి భైరవప్రసాద్‌ని తీస్కెళ్ళి రాణీకి పరిచయం చేశాడు రాంభూపాల్. వివేక హీనుడైన ప్రసాదు ఇంకేమీ దొరకనట్టు సునామీ రాణీ అనే పేరెందుకు పెట్టుకున్నారని ఆమెను డైరెక్టుగా అడిగేశాడు.

సిగ్గు మొగ్గలేయక పోయినా సునామీరాణి స్త్రీ సహజమైన వినయంతో "భలేవారే నాకు ఇరవై ఎనిమిది రన్నింగు, రెగ్యులర్‌గా ఎక్సర్‌సైజులు చేస్తూ డైటింగ్ పాటిస్తాను.. అదే నా ఆరోగ్య రహస్యం" అంది. రాంభూపాల్ రావు కలుగజేసుకుంటూ "అబ్బాయ్ భైరవప్రసాదూ! ఆమెకు అబద్ధం ఆడటం రాదు. అందుకే తన వయసు గురించి అంత కరెక్టుగా చెప్పేసింది. నీకు ఆమె నచ్చిందా లేదా చెప్పు. ఈజిమ్ ఆమె పెట్టక ముందు ఒక అందమైన అబ్బాయితో ప్రేమలో పడిన మాట నిజం కాకపోతే వాడు చెప్పాపెట్టకుండా పై చదువులకు గాను స్టేట్స్‌కి వెళ్ళిపోయాడు. ఇది ఇప్పటి మాట కాదు. ఎనిమిదేళ్ల క్రితంది. అక్కడే ఉద్యోగిగా స్థిరపడి తెల్లామెను పెండ్లాడి, గ్రీన్‌కార్డు హోల్డర్ అయ్యాడు. అన్నట్టు రాణీకి కరాటే, జూడో, కుంఫూ, మార్షల్ ఆర్ట్స్ ఒకటేవిటి అన్నిట్లో ప్రవేశం ఉంది" అన్నాడు. భైరవప్రసాదు "అన్నీ బాగానే ఉన్నాయిగాని నా కెందుకో ఈమె ఏ సర్కస్‌లోనైనా పని చేసి ఉంటుందనే అనుమానం కలుగుతోంది" అన్నాడు. పులోమరాణి భైరవ అడిగిన దానికి ఆశ్చర్యంతో "అబ్బా.. అంత కరెక్టుగా ఎలా చెప్పగలిగారు" అని అడిగింది. తన జేబులోది ఒక సర్కస్ తాలూకా పేంఫ్లెట్ తీసి చూపిస్తూ ఈ రాణీ ఇందులో వున్న ఈ పూఓణీ ఒక్క రౌనా కాదా!" అన్నాడు. ఆమె ఉబ్బి తబ్బిబ్బైపోతూ "వావ్! ఈ పేంఫ్లెట్ ఎప్పటిదో! మీ దగ్గరకెలాగ వచ్చింది. నాఫానా మీరు" అంది. అతని బుగ్గలు తన చేతి వేళ్ళతో నొక్కుతూ. భైరవుడు గొప్పగా "మనసుంటే మార్గముండదాండి. ఎప్పట్నుంచో మిమ్మల్నే నా భార్యగా చేసుకోవాలని ఒక ఫోటో స్టూడియో దగ్గర మీ నెగెటివ్ సంపాదించి ప్రింటు వేయించిన బొమ్మలు" అని కొన్ని ఫోటోలు ఆమె చేతిలో పెట్టాడు.

సరదా పడ్డప్పుడే చంకెక్కాలని సామెత. అందుకు అనుగుణంగా సునామీ రాణీ "మాదీ పూర్వం సంస్థానానికి చెందిన రాజవంశమే! ఆస్తులు పోయి, రాజరికపు వ్యవస్థ విచ్చన్నమై, కొంత ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆఖరికి ఏదో ఉపాధిని నమ్మి బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడింది" అంది రాణి. భైరవప్రసాద్ అయితే మీది రాజస్థాన్‌లోని జైపూరా! ఒరిస్సాలోని జైపూరా అంటూ రెట్టించాడు. "ఒరిస్సా లోని జైపూరేనండి. పూరీలో మా పూర్వీకులు కొందరు రాజవంశీకులు న్నారనేవాడు మానాయన బ్రతికున్నప్పుడు" అంది. "అబ్బాయ్ భైరవ ప్రసాదూ! ఇంక నీ ప్రశ్నలు ఆపి పెళ్లికి అంగీకరిస్తావా లేదా!" చిరాకుతో అడిగాడు లగడపాటి రాంభూపాల్‌రావు. మీ ఇష్టం బాబాయ్ అన్నాడు. గుహనాథ మూర్తికి విషయం సాంతం చెప్పి పెళ్లికి ఒప్పించాడు రాంభూపాల్. పెళ్ళి మాత్రం అంగరంగ వైభోగంగా జరిగిపోయింది. దంపతులిద్దరూ ఊటీ, కొడైకెనాల్, కేరళ హనీమూన్ కెళ్ళొచ్చారు.

లోగడ పులోమజారాణీ పని చేసిన సర్కస్ కంపెనీ తాలూకు ఓనర్ తన ఆర్థిక స్థితి గతులు సరిలేక జంతువుల్ని వస్తువుల్ని అన్నీ అమ్ముకుతిని మనిషి మాత్రం మిగిలాడు. అతని పేరు బనారసీ బాబు. ఏమన్నా తనకు రాణీ ఆర్థిక సహాయం చేస్తుందేమోనని జిమ్ అడ్రసు తెలుసుకుని అక్కడికొచ్చాడు. చుట్టు పక్కల వాళ్ళు ఆమె ఈ మధ్య పెండ్లి చేసుకుని జిమ్‌కి సరిగ్గా రావట్లేదు, ఎవరో అసిస్టెంటు చూసుకుంటోందిప్పుడు అని భైరవప్రసాద్ ఇల్లు ఫలానా చోటని చెప్పారు. అప్పటికే రాత్రి అయ్యింది. ఆకలి దహిం చేస్తూండగా బనారసీ బాబు ప్రసాదు ఇంటి ముందుకొచ్చాడు. పేరెట్టి పిలిస్తే ఏమనుకుంటుదోనని సర్కస్‌లో పిల్లి మొగ్గలు వేయించే సమయంలో వేసే విజిల్‌వేశాడు. రాత్రి పదింటికి ఆమె భర్తతో వున్న గదిలో పంజాబీ డ్రస్‌తో ఏదో యోగా పుస్తకం చదువుతోంది. తలుపులు ఒక్కసారి తెరిచింది, నిద్రపోతున్న భర్తను వదిలి రాణీ పిల్లి మొగ్గలేసుకుంటూ అతని దగ్గరకొచ్చి "ఏంటి కెప్టెన్ ఈ వేళప్పుడు" అని అడిగింది. ఇదంతా చూస్తూ దగ్గరకొచ్చిన భైరవ ప్రసాదు జుట్టుపీక్కుంటూ నీది దొమ్మర పరంపరేగాని మహారాజపరంపర కాదన్నాడు. తప్పుచేసిన దానిలా ఆమె తలవంచుకుంది. ఇక్కడికెందుకొచ్చావు లోనికివెళ్ళు అన్నాడు బనార్సీ బాబు డబ్బులని సైగ చేశాడు. వంద రూపాయలనోటు భైరవ్‌వాడి చేతిలో పెట్టగానే వెంటనే అతను అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు.

●